క్లుప్తంగా

పూజా కార్యక్రమాల్లో మేయర్ దంపతులు



గణపతి హోమంలో పాల్గొన్న మేయర్ హరివెంకటకుమారి, శ్రీనివాస్ దంపతులు

సీతంపేట: వినాయక నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా సీతంపేట దుర్గాగణపతి ఆలయంలో ఆదివారం తెల్లవారుజామున నిర్వహించిన గణపతి హోమం, పంచామృతాభిషేకం, సహస్ర నామార్చనలో మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, శ్రీనివాస్ దంపతులు పాల్గొన్నారు. విశేష పూజా కార్యక్రమాల అనంతరం దుర్గాగణపతిని దర్శించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. 25వ వార్డు వార్డు కార్పొరేటర్ సారిపిల్లి గోవింద్, ఆలయ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

ఎర్నిమాంబకు విశేషార్చనలు



అమ్మవారికి హారతి సేవ

కంచరపాలెం: జ్ఞానాపురం కాన్వెంట్ కూడలిలో వెలసిన ఎర్నిమాంబ అమ్మవారి ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. దేవదాయ శాఖ ఈవో డి.వి.ఎస్.సురేష్ బాబా నేతృత్వంలో ఆలయ పూజారమ్మ వాసుపల్లి విజయమ్మ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. దేవదాయ శాఖ, ఆలయ ప్రధాన అర్చకుడు పులఖండం శ్రీకాంత్ శర్మ ఉదయం నుంచి అమ్మవారికి కుంకుమ పూజలు, విశేషార్చనలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు ప్రత్యేక ఉచిత దర్శనాలతోపాటు రూ.10, రూ.50ల కౌంటర్లు ఏర్పాటు చేశారు. ఆలయ పరిసరాల్లో భక్తులు వంటావార్పు చేసుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ సిబ్బంది ఏర్పాట్లు పర్యవేక్షించారు.

కళాశాలలో వైద్య శిబిరం



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న అతిథులు, నిర్వాహకులు

కంచరపాలెం: ఊర్వశి జంక్షన్‌లోని గౌరీ డిగ్రీ కళాశాలలో గౌరీ సంక్షేమ సంఘం సేవా సమితి, కిమ్స్, ఐకాన్ వైద్యశాలల ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. రైటర్స్ అకాడమీ చైర్మన్, లీడర్ పత్రిక సంపాదకుడు వి.వి.రమణమూర్తి శిబిరాన్ని ప్రారంభించారు. రోగులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన లభించిదని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రెసిడెంట్ డి.కె.ఎ.సత్యనారాయణ, కరస్పాండెంట్ పి.ఎస్.నాయుడు, సేవా సమితి అధ్యక్షుడు రాపేటి అప్పారావు, ఎ.వి.రమణ, కె.వి.ప్రసాద్, వైద్య సిబ్బంది, కార్యవర్గ సభ్యులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థినులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు

మురళీనగర్: మహాకవి గురజాడ అప్పారావు జయంతి సందర్భంగా కంచరపాలెం ప్రభుత్వ కెమికల్ ఇంజినీరింగ్ కాలేజీ బాలికల హాస్టల్‌లో సాహితీ స్రవంతి సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం పోటీలు నిర్వహించారు. గురజాడ తెలుగు భాషకు చేసిన సేవలపై ఏర్పాటు చేసిన వ్యాస రచన, వక్తృత్వ పోటీల్లో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ముందుగా గురజాడ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో కెమికల్ ఇంజినీరింగ్ హెడ్ బి.వి.లక్ష్మణరావు, హాస్టల్ వార్డెన్ భూదానమ్మ పాల్గొన్నారు.

జనం కోసం

అందుబాటులో అధికారులు

కాల్ చేసి సమస్యలు తెలియజేయవచ్చు



జ్ఞానాపురంలోని జీవీఎంసీ జోన్-5 కార్యాలయం



స్పందనలో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న జెడ్సీ కృష్ణ(ఫైల్)

కంచరపాలెం: జీవీఎంసీ జోన్-5 అధికారులు సమాచార హక్కు చట్టం-2005 ప్రకారం పౌర సమాచార అధికారులుగా సేవలందిస్తున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. జోన్ పరిధి 40 నుంచి నుంచి 63వ వార్డు వరకు మొత్తం 24 వార్డులు ఉన్నాయి. ఆయా వార్డులకు చెందిన ప్రజలు తమ సమస్యలపై అధికారుల ఫోన్ నంబర్లకు కాల్‌చేసి తెలియజేయవచ్చు. అవసరమైన పౌర సమాచారం అడిగి తెలుసుకోవచ్చు. జ్ఞానాపురంలోని జోన్-5 కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమంలో ప్రజలు అర్జీలు సమర్పించవచ్చు.

జీవీఎంసీ జోన్-5 అధికారుల వివరాలు

అధికారి పేరు	బాధ్యత	ఫోన్ నంబర్
ఆర్.జి.వి.కృష్ణ	జోనల్ కమిషనర్ ప్రథమ అప్పిలేట్ అధికారి	97050 86888
టి.ఎస్.ఎస్.రాజు	సూపరింటెండెంట్-1 పీఐవో(రెవెన్యూ, ఇంజినీరింగ్, ఎస్టాబ్లిష్‌మెంట్)	99481 25699
ఆర్.వి.రమణ	సూపరింటెండెంట్-2 పీఐవో(టౌన్ ప్లానింగ్, పబ్లిక్ హెల్త్, యూసీడీ)	99897 84585
ఎ.శ్రీనివాస్	ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జోన్-ఏ డీమ్డ్ పీఐవో(ఇంజినీరింగ్ విభాగం)	99480 78507
టి.ప్రసన్నరెడ్డి	ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జోన్-బీ డీమ్డ్ పీఐవీ(ఇంజినీరింగ్ విభాగం)	79979 54406
ఆర్.బాబూరావు	రెవెన్యూ కమిషనర్ డీమ్డ్ పీఐవో	88972 10764
రామకృష్ణ	అసిస్టెంట్ సిటీ ప్లానర్(ఏసీపీ) డీమ్డ్ పీఐవో(టౌన్ ప్లానింగ్)	81878 98442
విజయకుమార్	టౌన్ ప్లానింగ్ అధికారి(టీపీవో)	93981 13835
డాక్టర్ సునీల్‌కుమార్	ఏఎంహెచ్‌వో(పబ్లిక్ హెల్త్)	98485 02578
సూరిశెట్టి శేఖర్	ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జోన్-బీ డీమ్డ్ పీఐవో(వాటర్ వర్క్స్ విభాగం)	99480 78503
శ్రీనివాస్ వర్మ	డిప్యూటీ ఇంజినీర్ డీమ్డ్ పీఐవో (వాటర్ వర్క్స్ విభాగం)	99123 49448
ఎస్.జనార్దనరావు	శానిటరీ సూపర్‌వైజర్	70363 96919

పారిశుధ్య సమస్యా.. ఫోన్ చేయండి..!

జీవీఎంసీ జోన్-5 పరిధిలో ప్రజా ఆరోగ్యం, పారిశుధ్య సమస్యలపై సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా తెలియజేయవచ్చు. 42 నుంచి 51, 53, 54, 55 వార్డుల వరకు గల 13 వార్డులకు సంబంధించిన పారిశుధ్య సమస్యలు, చెత్త తొలగించపోయినా, గెడ్డలు, కాలువల్లో పూడికలు తీయకపోయినా, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నా.. ఆయా వార్డుల శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, హెల్త్ అసిస్టెంట్లకు ఫోన్ కాల్ చేసి సమాచారం అందించాలని పబ్లిక్ హెల్త్ ఏఎంహెచ్‌వో డాక్టర్ సునీల్‌కుమార్ తెలిపారు. వారు పట్టించుకోని పక్షంలో ప్రతి సోమవారం జ్ఞానాపురం జోనల్ కార్యాలయంలో జెడ్సీ సమక్షంలో నిర్వహించే స్పందన కార్యక్రమంలో నేరుగా ఫిర్యాదులు చేయవచ్చని చెప్పారు.

శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, హెల్త్ అసిస్టెంట్ల సమాచారం

వార్డు	అధికారి	బాధ్యత	ఫోన్ నంబర్
41	ఎం.ప్రసాద్	శానిటరీ ఇన్‌స్పెక్టర్	99488 83942
42	ఎం.సన్యాసిదొర	హెల్త్ అసిస్టెంట్	77299 95924
43	అప్పారావు	ఔట్ సోర్సింగ్ ఇన్‌చార్జి	99665 91821
44	ఎస్.సూరిబాబు	శానిటరీ ఇన్‌స్పెక్టర్	99488 83938
45	కె.పాండురంగా	హెల్త్ అసిస్టెంట్	99488 83932
46	వి.సత్యం	శానిటరీ ఇన్‌స్పెక్టర్	80085 36403
47	కె.వి.రమణమూర్తి	శానిటరీ ఇన్‌స్పెక్టర్	99488 83970
48	డి.అప్పలరాజు	శానిటరీ ఇన్‌స్పెక్టర్	90103 93037
49	ఎం.రామకృష్ణ	శానిటరీ ఇన్‌స్పెక్టర్	99488 83937
50	ఎం.సుధాకర్	హెల్త్ అసిస్టెంట్	94941 83244
51	ఎం.సుధాకర్	హెల్త్ అసిస్టెంట్ ఇన్‌చార్జి	94941 83244
54	వై.త్రిమూర్తులు	పిహెచ్ మేస్త్రీ	99488 83947
55	ఉప్పిలి కార్తీక్	హెల్త్ అసిస్టెంట్	91105 97632

అలరించిన 'శ్రీకృష్ణ రాయబారం'



శ్రీకృష్ణ రాయబారం పద్య నాటిక ప్రదర్శిస్తున్న చింతలపాటి బృందం

సీతంపేట: లలితానగర్ లలితా పీఠంలో ఆదివారం చింతలపాటి శూలపాణి(హైదరాబాద్) బృందం ప్రదర్శించిన శ్రీకృష్ణ రాయబారం పౌరాణిక పద్య నాటకం ఆద్యంతం ప్రేక్షకులను అలరించింది. ఇందులో మొదటి కృష్ణుడిగా చింతలపాటి రాజన్యలక్ష్మి, రెండో కృష్ణుడిగా చింతలపాటి శూలపాణి, దుర్యోధనుడిగా పిల్లుట్ల లక్ష్మీకాంత శర్మ, అర్జునుడిగా టి.దాలినాయుడు, బీఏ నాయుడు బృంద సభ్యులు పాత్రదారులుగా శ్రీకృష్ణ రాయబారంలోని శయన దృశ్యం, రాయబార దృశ్యం అద్భుతమైన పద్యగానం, హావభావాలతో రక్తికట్టించారు. సిద్ధేశ్వరానంద భారతీ మహాస్వామి సమక్షంలో జరిగిన ఈ నాటక ప్రదర్శనను పలువురు భక్తులు వీక్షించారు. కార్యక్రమంలో శక్తి పీఠాధీశ్వరి మాతా రమ్యానంద భారతీ స్వామిని, కుర్తాళ పీఠ ఆస్థాన పండితుడు మాచవోలు రమేష్ శర్మ పాల్గొన్నారు. పీఠం మేనేజర్ మన్నవ కృష్ణసేన్ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

మెగా రక్తదాన శిబిరం



రక్తదానం చేస్తున్న యువకులు

మద్రిపాలెం: జీవీఎంసీ 53వ వార్డు మద్రిపాలెంలోని రాక్‌డేల్ స్కూల్‌లో జూనియర్ ఛాంబర్ ఆఫ్ ఇంటర్నేషనల్(జేసీఐ) విశాఖ ప్రైడ్, మదర్ బ్లడ్‌బ్యాంక్‌లు సంయుక్తంగా ఆదివారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించాయి. ఈ సందర్భంగా పిల్లల వైద్య నిపుణుడు డాక్టర్ పి.మల్లికార్జునరావు మాట్లాడుతూ తన తండ్రి పి.నారాయణమూర్తి 68వ జయంతిని పురస్కరించుకుని జేసీఐ, మదర్ బ్లడ్‌బ్యాంక్ సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. పలువురు యువకుల నుంచి సుమారు 80 యూనిట్ల రక్తం సేకరించినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో చందు, సత్యనారాయణ, ప్రదీప్, లక్ష్మణ్, రాజశేఖర్, నవ్య, శివగుప్తా, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రావ్యంగా గాత్ర కచేరి

మద్దిలపాలెం: విశాఖ మ్యూజిక్ అకాడమి ఆధ్వర్యంలో మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో ఆదివారం గాత్ర సంగీత విద్వాంసురాలు వసుధ రవి గాత్ర కచేరి శ్రావ్యంగా సాగింది. ఈ కార్యక్రమాన్ని రాజారావు, పేరాల బాలమురళి ప్రారంభించారు. అనంతరం వసుధా రవి తన గాత్రంతో ఖమాస్ రాగంలో, సిద్ధివినాయకం, నన్ను బ్రోవు తదితర కీర్తనలను ఆలపించారు.

అన్నసంతర్పణల సందడి



వెంకటేశ్వర కాలనీలో అన్నదానం చేస్తున్న కార్పొరేటర్ పెద్దిశెట్టి ఉషశ్రీ




శివనగర్‌లో అన్నప్రసాదం వడ్డిస్తున్న ఉత్తర సమన్వయకర్త కె.కె.రాజు

సీతంపేట: వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా వాడవాడలా అన్నదాన కార్యక్రమాలు జరుగుతున్నాయి. అధిక సంఖ్యలో భక్తుల రాకతో సందడి వాతావరణం నెలకొంటోంది. జీవీఎంసీ 43వ వార్డు వెంకటేశ్వర కాలనీలో క్లాసిక్ కింగ్స్ ఆధ్వర్యంలో, 80 ఫీట్ రోడ్ యంగ్ బాయ్స్ యూత్ అసోసియేషన్ అధ్వర్యంలో శనివారం నిర్వహించిన మహా అన్నదానంలో ముఖ్య అతిథి కార్పొరేటర్ పెద్దిశెట్టి ఉషశ్రీ అన్నప్రసాదం వడ్డించారు.

- నందగిరినగర్‌లో న్యూఫెండ్స్ అసోసియేషన్, స్వీట్ బాయ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన మహా అన్నదాన కార్యక్రమాల్లో ముఖ్య అతిథి వైఎస్సార్‌సీపీ నాయకుడు బాణాల తరుణ్‌కుమార్ భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. కర్రి అమ్మిరెడ్డి, పెద్దారెడ్డి, గోపి, కొండలరావు, వెంకట్, సంతోష్ పాల్గొన్నారు.

53వ వార్డులో..

మద్రిపాలెం: జీవీఎంసీ 53వ వార్డు శివనగర్‌లో అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని ఆదివారం నెడ్‌క్యాప్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ ఉత్తర సమన్వయకర్త కె.కె.రాజు సందర్శించి మహాగణపతిని దర్శించుకున్నారు. అనంతరం అక్కడ నిర్వహించిన అన్నదానంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు.



నందగిరినగర్‌లో అన్నప్రసాదం వడ్డిస్తున్న బాణాల తరుణ్‌కుమార్

జబర్దస్త్ టీమ్ ఫన్ షో



ప్రేక్షకులను నవ్విస్తున్న జబర్దస్త్ టీమ్ నూకరాజు, వినోద్, ప్రవీణ్

మల్కాపురం: వినాయక నవరాత్రుల సందర్భంగా శ్రీహరిపురం గణేష్ మందిరం వద్ద ఆదివారం నిర్వాహకులు ఏర్పాటు చేసిన వినోద కార్యక్రమం ప్రేక్షకులను అలరించింది. జబర్దస్త్ షోలో నటించిన బుల్లితెర నటులు వినోద్,నూకరాజు,ప్రవీణ్, యాంకర్ ఝాన్సీ (పల్సర్ బైక్)తదితరలు డ్యాన్స్‌లు, పంచ్ డైలాగ్‌లతో అలరించారు. ఇబ్బందులు తలెత్తకుండా మల్కాపురం పోలీసులు తగు చర్యలు తీసుకున్నారు.

రౌడీషీటర్లకు కౌన్సెలింగ్



రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న సీఐ సింహాద్రినాయుడు

సీతమ్మధార: ద్వారకా పోలీస్ స్టేషన్‌లో ఆదివారం రౌడీషీటర్లకు సీఐ సింహాద్రినాయుడు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ద్వారకా పీఎస్ పరిధిలో గొడవలకు పాల్పడుతున్న కొంతమందిపై నిఘా పెట్టినట్లు తెలిపారు. రౌడీషీటర్ల దినచర్య గురించి అడిగి తెలుసుకున్నారు. తగాదాలు, కొట్లాటల్లో తలదూర్చకుండా కుటుంబాలతో కలిసి హాయిగా జీవించాలని రౌడీషీటర్లకు సీఐ సూచించారు. కౌన్సెలింగ్ అనంతరం వారిని ఇళ్ల వద్ద పోలీస్ సిబ్బంది అప్పగించారు.

వైద్య వ్యవస్థలో ఫార్మాసిస్టులు కీలకం



ర్యాలీ ప్రారంభిస్తున్న రిజిస్ట్రార్ కృష్ణమోహన్

ఏయూక్యాంపస్: వైద్య వ్యవస్థలో ఫార్మాసిస్టులు కీలకమని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ అన్నారు. వరల్డ్ ఫార్మాసిస్టుల డేను పురస్కరించుకుని ఏయూ ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన ర్యాలీని ఆయన ఆదివారం ప్రారంభించారు. ఆర్కే బీచ్ నుంచి వైఎంసీఏ కూడలి వరకు ఏయూ ఫార్మసీ విద్యార్థులు, ఆచార్యులు ప్లకార్డులు పట్టుకుని సమాజంలో ఫార్మసిస్టుల ఆవశ్యకతను, వారి సేవలను తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించారు. ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా కార్యక్రమాన్ని నిర్వహించిన కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య వై.రాజేంద్ర ప్రసాద్, ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మూల్యాంకన కేంద్రం తనిఖీ

ఏయూక్యాంపస్: ఆంధ్రవిశ్వవిద్యాలయంలో కేంద్రీయ మూల్యాంకన కేంద్రాన్ని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆచార్యుల హాజరు, మూల్యాంకనం జరుగుతున్న విధానం ప్రత్యక్షంగా పరిశీలించారు.

'చాంద్ ఫిర్ నికలా' పుస్తకావిష్కరణ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న డాక్టర్ శశిప్రభ, డాక్టర్ రఘురామరావు, రచయిత మల్లేశ్వరరావు

మహారాణిపేట: జిల్లా పరిషత్ సమీపంలోని అంకోసా సమావేశ మందిరంలో విశాఖ రసజ్ఞ వేదిక ఆధ్వర్యంలో ఆదివారం ఆకాశవాణి రిటైర్డ్ ఉద్యోగి, రచయిత ఆకుల మల్లేశ్వరరావు రచించిన చాంద్ ఫిర్ నికలా పుస్తకాన్ని వైద్య, ఆరోగ్య శాఖ విశ్రాంత సంచాలకురాలు డాక్టర్ ఆర్.శశిప్రభ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లేశ్వరరావును శాలువా కప్పి సన్మానించారు. అనంతరం జాన్స్ మ్యూజిక్ అకాడమీ ప్రతినిధి ఏఎస్ జాన్ బృందం ఆధ్వర్యంలో హిందీ సంగీత విభావరి నిర్వహించారు. అలనాటి మధుర గీతాలను ఆలపించారు. అలనాటి హిందీ మధుర గీతాలను మల్లేశ్వరరావు చాంద్ ఫిర్ నికలా పేరుతో తెలుగులోకి అనువదించారు. విశాఖ రసజ్ఞ వేదిక అధ్యక్షుడు డాక్టర్ జి.రఘురామరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అంకోసా కార్యదర్శి డాక్టర్ రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

కమనీయం.. మహాగణపతి కల్యాణోత్సవం



సిద్ధి, బుద్ధి సమేత మహాగణపతి కల్యాణం నిర్వహిస్తున్న అర్చక బృందం

సీతమ్మధార: నార్త్ ఎక్స్‌టెన్షన్‌లోని శ్రీమహాగణపతి, ప్రసన్న వేంకటేశ్వర స్వామి, అయ్యప్ప, షిర్డీసాయిబాబా దేవాలయంలో ఆదివారం సిద్ధి, బుద్ధి సమేత మహాగణపతి స్వామివారి కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ప్రధాన అర్చకుడు రాజా స్వామి ఆధ్వర్యంలో అర్చక బృందం ఉదయం 10 గంటల నుంచి ఆలయంలో హోమాలు నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలో గణపతి భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు.

వీర గణపతిగా అలంకరణ



వీర గణపతి అలంకారంలో దుర్గాగణపతి

సీతంపేట: జీవీఎంసీ 25వ వార్డు సీతంపేట కూడలిలోని దుర్గాగణపతి ఆలయంలో వినాయక నవరాత్రి మహోత్సవాలు కనుల పండువగా జరుగుతున్నాయి. ఆదివారం సాయంత్రం వీర గణపతి అలంకరణలో దుర్గాగణపతి దర్శనమిచ్చారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించి పూజలు చేసి, ప్రసాదాలు నివేదించారు. రాత్రి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమం భక్తులను అలరించింది. సోమవారం బాల గణపతి అలంకారంలో స్వామి దర్శనమిస్తారని కార్పొరేటర్ సారిపిల్లి గోవింద్, ఈవో రమాభాయి తెలిపారు.

ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు



బాలయ్యశాస్త్రి లేఅవుట్‌లో గణనాథుడిని పూజలు చేస్తున్న కె.కె.రాజు, అనిల్‌కుమార్‌రాజు

సీతమ్మధార: నియోజకవర్గంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. పలు వార్డుల్లో ఏర్పాటు చేసిన మండపాలను ఆదివారం నెడ్‌క్యాప్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ ఉత్తర సమన్వయకర్త కె.కె.రాజు సందర్శించి గణపతికి పూజలు చేశారు. 14వ వార్డు సీతమ్మధారలోని మోర్ సూపర్ మార్కెట్ ఎదురుగా సాయిస్ శ్రీ అభయ ఆంజనేయ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నసంతర్పణలో పాల్గొన్నారు. బాలయ్యశాస్త్రి లేఅవుట్‌లోని వైఎస్సార్‌సీపీ కార్యాలయ సమీపంలో ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతిని కె.కె.రాజు దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన అన్నదానంలో భక్తులకు ఆయన అన్నప్రసాదం వడ్డించారు. కార్యక్రమంలో 14వ వార్డు కార్పొరేటర్ కటారి అనిల్‌కుమార్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

వరసిద్ధి వినాయకుడికి విశేష పూజలు



వినాయక పూజల్లో పాల్గొన్న పైడి రమణ, కారుకొండ రాజు, నిర్వాహకులు



పూజలందుకున్న విజయ గణపతి



పౌర గ్రంథాలయం వద్ద గణపతి

తాటిచెట్లపాలెం: జీవీఎంసీ 45వ వార్డు సాలగ్రామపురం దరి సత్యసాయినగర్‌లో శ్రీ సాయిగణపతి యూత్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో వరసిద్ధి వినాయక మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఆదివారం అన్నదానం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్య అతిథి రాష్ట్ర ఎడ్యుకేషన్ వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, వైఎస్సార్‌సీపీ వార్డు అధ్యక్షుడు పైడి రమణ పూజా కార్యక్రమంలో పాల్గొని, అన్నదానాన్ని ప్రారంభించారు. సత్యసాయినగర్ కాలనీ అధ్యక్షుడు కారుకొండ రాజు, వైస్ ప్రెసిడెంట్ ఎల్.రవిశంకర్, సాయిగణపతి యూత్ ఫ్రెండ్స్ సభ్యులు ఎస్.సురేష్, టి.రాజు, డి.సురేష్, డి.శ్రీను, పార్టీ శ్రేణులు నేపాల్ శ్రీను, సన్ని, దుర్గ, సన్యాసప్పలనాయుడు, నాయుడు పాల్గొన్నారు.



సత్యానగర్‌లో వినాయకుడిని దర్శించుకుంటున్న కార్పొరేటర్ అల్లు శంకరరావు

విజయ గణపతి పాహిమాం

మురళీనగర్: మురళీనగర్ సెక్టార్-8లోని బాలభాను విద్యాలయంలో వెలసిన విజయ గణపతికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ బి.ఆర్.కె.రాజు ఆధ్వర్యంలో పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. స్వామిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శుభశ్రీ, డైరెక్టర్ సత్తిబాబు, వైస్ ప్రిన్సిపాల్ టి.మనోరమణి, వి.పార్వతి, వ్యాయామ ఉపాధ్యాయుడు సిహెచ్.రమణారావు, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

49, 50 వార్డుల్లో..

మురళీనగర్: జీవీఎంసీ 49వ వార్డు సత్యానగర్-1 రామాంజనేయ యువజన సేవా సంఘం, అయ్యప్పనగర్‌లో నిర్వహించిన అన్నసమారాధన కార్యక్రమాలను కార్పొరేటర్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు ప్రారంభించారు. గణపతికి ప్రత్యేక పూజలు చేశారు. ఏఎంసీ డైరెక్టర్ ఐ.రవికుమార్, సత్యానగర్ శివాలయం చైర్మన్ ఎస్.వెంకటరావు, వార్డు సీనియర్ నాయకులు పి.రవికుమార్, ఎస్.శ్రీనివాసరావు, బి.శివరామప్రసాద్, సిహెచ్.శ్రీను, బి.శంకర్, కె.నాయుడు, కె.కిషోర్, ఇ.సతీష్, ఆర్.వరలక్ష్మి, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

- మురళీనగర్ సెక్టార్-13లో మాధవ వినాయక యూత్ కమిటీ నిర్వహిస్తున్న వేడుకల్లో 50వ వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్, మురళీనగర్ నివాసుల సంఘం అధ్యక్షుడు సనపల వరప్రసాద్ పాల్గొని గణనాథుడికి పూజలు చేశారు.



శ్రీనగర్‌లో దీపారాధనలో పాల్గొన్న భక్తులు

పౌర గ్రంథాలయం వద్ద..

సీతంపేట: యూత్ అండ్ యూత్ పవర్ సర్కిల్ ఆధ్వర్యంలో ద్వారకానగర్ పౌర గ్రంథాలయం వద్ద వినాయక నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా ఆదివారం మధ్యాహ్నం మహా అన్నదానం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో అన్నప్రసా దం స్వీకరించారు. గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం మేళతాళాలతో బీచ్ వరకు ఊరేగింపుగా విగ్రహాన్ని తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. రాంబాబు, సంతోష్, వాసు, ప్రసాద్ పాల్గొన్నారు.

- స్థానిక శ్రీనగర్ రోడ్డులోని పౌర గ్రంథాలయం సమీపంలో శ్రీభూమి డెవలపర్స్ ఎండీ పి.రామారావు అధ్వర్యంలో వినాయక నవరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం సాయంత్రం మండపం వద్ద దీపారాధన జరిపారు. సంస్థ ఉద్యోగులు, సిబ్బంది, భక్తులు దీపాలు వెలిగించి పూజలు చేశారు.